కార్పొరేట్ 'స్కూళ్ల' దోపిడీ

పుస్తకాలు, యూనిఫాంలు పాఠశాలల్లోనే కొనాలని డిమాండ్

- ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు
- ఇబ్బందుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు



తుక్కుగూడలోని ఓ ప్రైవేటు పాఠశాలలో నిల్వ చేసిన బుక్స్

తుక్కుగూడ: మున్సిపాలిటీలో కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో వ్యాపారం జోరుగా సాగుతోంది. పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాంలు ఇలా విద్యార్థులకు కావాల్సిన అన్ని వస్తువులను విక్రయిస్తున్నారు. ఉత్తమ విద్యా అందిస్తామంటూ ప్రైవేటు స్కూళ్లు విద్యార్థులు తల్లిదండ్రులను నుంచి అందినకాడికి దోచుకుంటున్నాయి. పుస్తకాలకు అధిక ధరలు వేసి విక్రయిస్తూ నిలువుదోపిడీకి దిగజారుతున్నాయి. పాఠ్య పుస్తకాలు, నోటుబుక్స్ ధరలను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు జంకుతున్నారు. తమ వద్ద చదువుకునే విద్యార్థులు వారికి కావాల్సిన వస్తువులు తమ వద్దే, తాము ఇచ్చిన రేట్లకే కొనాలని షరతులు విధిస్తున్నారు.బయటి మార్కెట్‌లో వాటిని కొనుగోలు చేస్తే అంగీకరించడం లేదు.దీంతో ఏమి చేయలేక విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలల్లోనే అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. బహిరంగ మార్కెట్ ధరలకు, పాఠశాలల ధరలకు ఏ మాత్రం పొంతన లేదు. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. తుక్కు గూడ మున్సిపాలిటీ వ్యాప్తంగా ఆయా పాఠశాలలు తమ విద్యాసంస్థలపేరుతో ముద్రించి విక్రయిస్తున్నాయి. ఈ విషయంలో పట్టించుకునే వారు కరువయ్యారు.

కనీస వసతుల్లేవు...

మున్సిపాలిటీ వ్యాప్తంగా పలు ప్రైవేటు పాఠశాలల్లో కనీస వసతులు లేవు. ప్రభుత్వ నింబధనల ప్రకారం..విశాలమైన తరగతి గదులు, ఫ్యాన్లు, లైట్లు, స్వచ్ఛమైన మరుగుదొడ్లు, క్రీడా ప్రాంగణాలు ఉండాలి. చాలా పాఠశాల్లో ఇరుకు గదులు, బహుళ అంతస్తులు, రేకుల రూమ్‌లు ఉన్నాయి. ఇలా మౌలిక వసతులు లేక పోయిన సంబంధింత శాఖ అధికారులు ఏ మాత్రం చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాల్లోనే అధిక ధరలకు పుస్తకాలు, ఇతర వస్తువులు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం..

విద్యాశాఖ ఆదేశాల మేరకు ఎమ్మార్పీ ధరలకు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం పుస్తకాలు, నోటు బుక్స్ విక్రయించాలి. అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

– కృష్ణయ్య ఎంఈఓ మహేశ్వరం

క్లుప్తంగా

గృహజ్యోతి లబ్ధిదారుల దరఖాస్తుల స్వీకరణ



ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

కందుకూరు: గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు అర్హులందరికీ రావడంలేదు. దీంతో లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ చక్కెర్లు కొట్టినా అధికారులు పట్టించుకోవడంలేదు. ఈ క్రమంలో ఈ నెల 14న 'గృహజ్యోతి కొందరికే' శీర్షికన సాక్షిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రం పేరుతో కౌంటర్‌ను ఏర్పాటు చేసి జీరో బిల్లులు రాని లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. దీంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కవర్ల పంపిణీ



వాదే ముస్తఫాలో కవర్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నేత సయ్యద్ హుస్సేన్

పహాడీషరీఫ్: బక్రీద్‌ను పురస్కరించుకొని జల్‌పల్లి మున్సిపాలిటీలో ఖుర్బానీ వ్యర్థాలు వేసేందుకు భారీ ప్లాస్టిక్ కవర్లను పంపిణీ చేస్తున్నారు. బస్తీలలోని మజీదులతో పాటు అవసరమైన మేరకు ఇంటింటికి తిరుగుతూ పారిశుద్ధ్య సిబ్బంది అందజేస్తున్నారు. వ్యర్థాలను రోడ్లపై వేయకుండా స్థానిక కౌన్సిలర్ల సహకారం తీసుకొని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. వాదే ముస్తఫా బస్తీలోని మజీద్ వద్ద 22వ వార్డు బీఆర్ఎస్ ఇన్‌చార్జి సయ్యద్ హుస్సేన్ స్థానికులకు కవర్లను పంపిణీ చేశారు.

ఆర్థిక సహాయం అందజేత



చిన్నారి తండ్రికి నగదు అందిస్తున్న అగర్‌మియాగూడ యూత్ సభ్యులు

కందుకూరు: హైదరాబాద్ ఎల్‌బీనగర్‌కు చెందిన చిన్నారి వేదవల్లికి బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయాన్ని వివిధ పత్రికల్లో చూసిన సీఎం రేవంత్‌రెడ్డి వారి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకున్న మండల పరిధిలోని అగర్‌మియాగూడకు చెందిన యూత్ సభ్యులు ముందుకొచ్చారు. శనివారం ఆ గ్రామానికి చెందిన ఈ శ్రీకాంత్‌రెడ్డి, ఏ నరేందర్‌రెడ్డి, కె అనిల్‌రెడ్డి, ఏ వెంకటేశ్, జి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఈ దిలీప్‌రెడ్డి, ఈ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎల్ శ్రీధర్, ఢిల్లీ దేవేందర్, దినేష్ తదితరులు ఆ చిన్నారి తండ్రికి రూ.20 వేలు సాయం చేశారు.

మౌలిక వసతులు కల్పించండి



జల్‌పల్లిలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న కేఎల్లార్

పహాడీషరీఫ్: ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించేందుకు దాతలు ముందుకు రావాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ బుడుమాల యాదగిరి జన్మదినం సందర్భంగా సొంత డబ్బులతో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు దీపభాస్కర్ రెడ్డి, షేక్ జహంగీర్, లక్ష్మీనారాయణ, మన్నె రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి శుభాకాంక్షలు

షాద్‌నగర్‌రూరల్: చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడిగా గెలుపొందిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని ఆయన స్వగృహంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య, పలువురు నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్రంలో బీజేపీకి మెజార్టీ రావడం, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విజయం సాధించడం హర్షం వ్యక్తం చేశారు.

పచ్చని చెట్లతోనే మానవాళికి మనుగడ

జల్‌పల్లి మున్సిపాలిటీ కమిషనర్ వాణిరెడ్డి



మొక్కకు నీరు పోస్తున్న కమిషనర్ వాణిరెడ్డి

పహాడీషరీఫ్: మానవాళి మనుగడ కోసం ప్రతిఒక్కరూ మొక్కలను నాటాలని జల్‌పల్లి మున్సిపాలిటీ కమిషనర్ వాణిరెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనుషులకు ప్రాణ వాయువు ఇచ్చే చెట్లను పరిరక్షించుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ మొక్కల పెంపకాన్ని ఇంట్లోని పిల్లల మాదిరిగా చూసుకోవాలన్నారు. చెట్లు విరివిగా ఉంటేనే వర్షాలు కూడా విస్తారంగా కురుస్తాయని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఖాళీ ప్రదేశాల్లో మొక్కలను నాటి సంరక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నిర్మల, ఏఈ ఇష్రత్ ఆయేషా, హరితహారం ఇన్‌చార్జి సుధీర్, పర్యావరణ అధికారి శ్రీనివాస్‌తో పాటు బుడుమాల కుమార్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథపై ఇంటింటి సర్వే

చేవెళ్ల: గ్రామంలో ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్ ఉందా లేదా ఉంటే నీరు అందుతుందా అనే విషయాలను తెలుసుకునేందుకు ఇంటింటికీ మిషన్ భగీరథపై సర్వే నిర్వహిస్తున్నట్లు చేవెళ్ల పంచాయతీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పలు కాలనీల్లో శనివారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి వెళ్లి నల్లా కనెక్షన్ వివరాలతో పాటు ఇంటి యజమాని ఆధార్, ఫొటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నట్లు చెప్పారు. దీంతో ప్రతి గ్రామంలో ఉన్న నల్లా కనెక్షన్‌ల వివరాలు తెలుస్తాయన్నారు. ఈ సర్వేతో అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. కనెక్షన్‌లు లేని వారికి ఇచ్చేందుకు అవకాశం కూడా ఉంటుందని చెప్పారు. ప్రజలు అందరూ సర్వేకు వచ్చిన పంచాయతీ అధికారులు, సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ సర్వేలో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ తీగలను సరిచేయరూ!



ఇళ్లపై వేలాడుతున్న తీగలు

కొత్తూరు: మండల పరిధిలోని తిమ్మాపూర్ పంచాయతీ చౌరస్తా కాలనీలో ఇళ్లపై నుంచి వేసిన విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయి. ఇప్పటికే కాలనీలో పలువురు విద్యుత్ తీగల కారణంగా విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి. కాగా కిందకు ఉన్న తీగలను సరిచేయాలని పలుమార్లు విద్యుత్‌శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా వారి నుంచి ఎలాంటి స్పందన లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కిందకు వేలాడుతున్న తీగలను సరిచేయాలని వారు కోరుతున్నారు.



గుర్రంగూడ టూ అల్మాస్‌గూడ రోడ్డును పరిశీలిస్తున్న మేయర్ పారిజాత, ఇతరులు

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

- మేయర్ చిగురింత పారిజాతారెడ్డి

బడంగ్‌పేట్: అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యమని మేయర్ చిగురింత పారిజాతారెడ్డి పేర్కొన్నారు. కార్పొరేషన్‌లోని పలు ప్రాంతాల్లో మేయర్ చిగురింత పారిజాతారెడ్డి, అధికారులతో కలిసి శనివారం పర్యటించారు. గుర్రంగూడలోని ఆదిత్యనగర్ కాలనీలో ప్రధాన రహదారిని పరిశీలించారు. ఎక్కోనికుంట చెరువు కట్ట మరమ్మతు పనులను తెలుసుకున్నారు. పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా గుర్రంగూడ టూ అల్మాస్‌గూడ వెళ్లే ప్రధాన రహదారిని పరిశీలించారు. రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రఘు, డీఈఈ యాదయ్య, కార్పొరేటర్లు దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జక్కిడి విష్ణువర్ధన్‌రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, పందుల వెంకటేష్‌గౌడ్, ఐలమ్మ, లింగారెడ్డి, దిండు వెంకటేశ్, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శివారు మున్సిపాలిటీలను కలిపితే ఊరుకోం

బీజేపీ కార్యవర్గసభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి

బడంగ్‌పేట్: పూర్వపు రంగారెడ్డి జిల్లాలోని శివారు మున్సిపాలిటీలను, కార్పొరేషన్లను గ్రేటర్‌లో కలిపితే ఊరుకోమని, ఆ ఆలోచనే మానుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడంగ్‌పేటలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా ఉనికిని చెరిపివేయాలనే కుట్రను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. కొంతమంది రాజకీయనాయకులు రాజ్యాంగా శక్తులుగా మారి జిల్లా ఉనికిని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ మధ్య విభేదాలతో తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారని ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ ఉనికి లేకుండా పోయింది. రేవంత్ రెడ్డి ప్రాతినిథ్యం వహించిన మహబూబ్‌నగర్, మల్కాజిగిరి, చేవేళ్ల పార్లమెంట్ స్థానాలు బీజేపీ కైవసం చేసుకోవడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రేటర్ నిర్ణయం తీసుకున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ కార్పొరేటర్ భిక్షపతిచారి, పార్టీ జిల్లా నాయకులు రామిడి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శంకర్‌రెడ్డి

ఆలయ భూములకు రూ.4.85లక్షల ఆదాయం

కొందుర్గు: మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహా స్వామి దేవాలయానికి సంబంధించిన వ్యవసాయ భూములను శనివారం బహిరంగ వేలం వేశారు. గంగన్నగూడ గ్రామ సమీపంలోని 127, 128, 129 సర్వే నంబర్‌లలో గల 53.21 ఎకరాల భూమిని వేలం వేసినట్లు ఎండోమెంట్ ఈవో శ్రీనివాసశర్మ తెలిపారు. శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నవాజ్‌రెడ్డి, యాదయ్య, రాంరెడ్డిలు భూములను సాగు చేసుకోవడానికి వేలంలో కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా భూముల వేలంలో దేవాలయానికి రూ.4.85లక్షలు సమకూరినట్లు ఈవో శ్రీనివాసశర్మ తెలి పారు. అర్చకుడు రాజేశ్వరస్వామి, గ్రామస్తులు కావలి యాదయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయాల్లో పూజలు



భక్తులకు దర్శనమిస్తున్న ఘట్టుపల్లి వీరాంజనేయ స్వామి

మహేశ్వరం: మండల పరిధిలోని ఘట్టుపల్లి వీరాంజనేయ స్వామి, అమీర్‌పేట్ గ్రామంలో సీతారామాంజనేయ స్వామి ఆలయాల్లో భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం, హారతి, మంత్రపుష్పం, పుష్పాలంకరణతో పాటు తమలపాకులతో అర్చన నిర్వహించారు. ఘట్టుపల్లి వీరాంజనేయ స్వామి ఆలయంలో సత్యనారాయణ వ్రతాలు చేశారు. శనివారం కావడంతో మండలంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు, ధర్మకర్తలు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ ట్రస్టీలు కోరుపోలు రఘుమారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అమీర్‌పేట్ ఆంజనేయ స్వామి ఆలయ పూజారి తొండుపల్లి సంతోష్ శర్మ, వీరేశం, ఆలయ కమిటీ అధ్యక్షుడు అంజయ్య ముదిరాజ్, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి

ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి

కొత్తూరు: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు తమవంతుగా సహకారం అందించాలని కొత్తూరు ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా ఆయన శనివారం మండలంలోని కొడిచర్ల, ఖాజిగూడ తండాల్లో పర్యటించారు. అనంతరం రెండు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పలు అభివృద్ధి పనుల నిమిత్తం మండల పరిషత్ నిధులు రూ.5లక్షలు మంజూరు చేశారు. విద్యాలయాలను దేవాలయాలుగా పరిగణించి ప్రతి ఒక్కరూ వాటి బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులను బావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. వారు తమ విధులను భారంగా కాకుండా బాధ్యతగా నిర్వర్తిస్తే చక్కని ఫలితాలు ఉంటాయని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు తమకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ చదువుల్లో ఉన్నతంగా రాణించాలని కోరారు. ఖాజిగూడతండాలోని పాఠశాలలో చిన్నారులతో ఆయన అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, నాయకులు నర్సింహ్మారెడ్డి, రవి నాయక్, జంగయ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


కేశంపేట: రాష్ట్రంలో ప్రభుత్వ బడుల బలోపేతానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, స్త్రీశిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ తాండ్ర విశాలతో కలిసి విద్యార్థులకు నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు అందించి, చిన్నారులతో విద్యాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. పాఠశాలల అభివృద్ధికి రాజకీయాలకతీతంగా నాయకులు కృషి చేయాలన్నారు.

జిల్లాలో బదిలీలు చేపట్టాలని వినతి

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలకు ఇటీవల శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లాలో తప్పా రాష్ట్ర వ్యాప్తంగా బదిలీల ప్రక్రియ కొనసాగుతోందని, జిల్లాలో కూడా బదిలీల ప్రక్రియ కొనసాగే విధంగా చూడాలని ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. బదిలీల ప్రక్రియ లేకపోతే ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతారని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అజీంఅలీ, ఇన్‌చార్జి మండల విద్యాధికారి మనోహర్, మండల ఇన్‌చార్జి ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, ఎంపీటీసీలు సురేశ్‌రెడ్డి, మల్లేశ్‌యాదవ్, నాయకులు జగదీశ్వర్, వీరేశ్, శ్రీధర్‌రెడ్డి, సురేశ్, పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్, శ్రీనివాససాగర్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కందుకూరు: పుష్పగుచ్ఛం అందిస్తున్న ఏనుగు జంగారెడ్డి తదితరులు



మీర్‌పేట: భట్టికి శుభాకాంక్షలు తెలుపుతున్న డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

భట్టికి శుభాకాంక్షల వెల్లువ

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పుట్టిన రోజు పురస్కరించుకుని పలువురు రాజకీయ నాయకులు, కాంగ్రెస్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి శనివారం ప్రజా భవన్‌లో ఆయన్ని కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు